# అప్పు రేపు


యన్. దాదా హయాత్

**అప్పు రేపు** అన్న నాలుగక్షరాల పదం యెవడు కనిపెట్టేశాడోగాని వాడో గొప్ప మేధావి అయివుంటాడని నా వుద్దేశం. ఆ మాటకి రెండర్థాలు, రెంటికీ పదును, ఒకటి అప్పివ్వడం రేపని, మరోటి ఏవిటంటారు? అప్పు తీర్చడవే రేపని! ఆ రేపు రేపుగానే మిగిలిపోకపోతే ఆ పదానికంత గొప్ప దనమే లేదు.

అప్పు చేయని వాడు యిలాతలంలో వున్నాడూ అంటే నేన్నమ్మను. యెంతటి మొనగాడైనా మరెంతటి గొప్పవాడైనా యెప్పుడో వొహప్పుడు అప్పు చేసే తీరుతాడు. గాలిపీల్చడం మనిషి కెంత సహజవో అప్పు చేయడం గూడా అంతే సహజం. చేసిన అప్పు తీర్చడానికి వెంటనే చేతు(లాక పోవడం అంతకన్నా సహజం.

అయితే బాబూ, అప్పు చేసిన రెండో క్షణం నుంచీ చేసిన అప్పును యెలా యెగవేయాలా అనాలోచించడం మాత్రం అంత ఆరోగ్యకరం కాదని నేను ఘంటాపథంగా చెప్పెయ్యగలను- స్వానుభవం మీద!





మూడేళ్ళ క్రితం నేను అప్పలపూడిలో ట్రైనింగ్ వెలగబెడుతున్నప్పుడు కృష్ణవిలాస్‌లో భోంచేసే వాణ్ని. అయ్యరు మంచివాడు పాపం. మరి కాకపోతే ట్రైనింగు ముగిసి నేను చెక్కేసే తరుణంలో పను యానికి నా దగ్గర తన కియ్యాల్సిన బాకీ మొత్తం నూట యేభై రూపాయలు లేకపోతే 'వూడ్చివాక యుంవోదా చేస్తురు; పరవాయిల్లె సార్ 'అని నవ్వుతూ అనగలడా?

ఆయన మాట అంటున్న క్షణంలో ఊరెళ్ళగానే అతనికి యం.వో చేసెయ్యాలని నాకెంతగా అనిపించిందో నే చెప్పలేను. తీరా అప్పలపూడి వదిలి మా ఊరెళ్లిపోయాక ఆ పని నే చేయలేకపోయాను. కారణం చెప్పక్కర్లేదుగా 'అప్పు రేపు'.

ఆ తర్వాత నాకు విప్పలమర్రిలో పోస్టింగు వచ్చింది. అక్కడో మూడేళ్ళు గడిచేక నన్నెత్తి కనుమ లూరులో పడేశారు. నా ప్రారబ్దానికి తగ్గట్టుగానే మా ఊర్నించీ కనుమలూరు వెళ్ళాలంటే అప్పలపూడి మీదగానే వెళ్ళాలి. అదీ భోజనం వేళకు బస్సువాడు 'కృష్ణవిలాస్' ముందే ఆపుతాడు.

*** *** ***

నేను సరిగ్గా 'కృష్ణవిలాస్' ముందే బస్సులో కూర్చొని వుండిపోయాను. నా యెదురుగా అయ్యరు కౌంటర్లో కూర్చొని డబ్బు లెక్కెట్టుకుంటున్నాడు.

నేను కూర్చున్న సెమీలగ్జరీ కుషన్ సీటులో బాగా వెనక్కి కూరుకుపోయి కిటికీలోంచి అయ్యరునే గమనిస్తున్న నాకు కుడితొడమీద యేదో పాకుతున్నట్టుగా అయ్యింది. ఆ వెంటనే పొటు కాటుకంటే భయంకరమైన బాధ కలిగింది. కెవ్వున కేకవెయ్యబోయి తమాయించుకొని అటు చూశాను.

"అబ్బ! భడవా, ప్రాణం తీశావు గదరా!" అన్నాను వాడు గిచ్చిన చోట గట్టిగా రుద్దుకుంటూ.

మా మేనల్లుడికి గిల్లడం ఓ హాబీ. యేది చెప్పాలనుకున్నా, యేది చెయ్యాలనుకున్నా గిల్లడం ఉపోద్ఘాతంగా ప్రారంభిస్తాడు. ఆ గిల్లుడు కూడా యెంత చక్కగా వుంటుందనుకున్నారు! చెప్పా పెట్టకుండా వొంట్లోకి అమాంతం మేకు దిగేసినట్టు కొలిమిలోని కడ్డీతీసి కండల్లోకి దింపేసినట్టు శరీరం లోంచి ప్రాణాన్ని బలవంతంగా వూడలాగినట్టూ వుంటుంది. అసలు వాడికి యింత చక్కటి కళ అబ్బడం మూలానే వాడికి అంకుశం అని బిరుదు నేను యిచ్చాను.

"మరేం! అన్నాని కెళ్ళద్దూ?" అడిగాడు వాడు బస్సులోని ప్రయాణీకులు దిగి కృష్ణ విలాస్‌లోకి బారులు తీరి వెళ్లడం చూపిస్తూ.

నేను కనుమలూరులో జాయినింగు రిపోర్టు యివ్వడానికని బయలుదేరినప్పుడు వీడు నేనూ వస్తానంటూ వెంటబడ్డాడు.



23-2-90 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

"పోనీ తీసుకెళ్ళరాదురా! మా బావ పిన్నిగారు కూడా కనుమలూరు లోనే వున్నారు. ఆవిడెప్పుడూ మన పరాంకుశాన్ని చూడలేదు. పంపమని వుత్తరాలు కూడా రాస్తుంటుంది" అని వాన్ని సపోర్టు చేసింది మా అక్కగారు.

"చూడక్కా! వీడక్కడ ఒక్కరోజు కూడా వుండడు, నన్నొదిలేయ్" అన్నాను గాని మా బావగారు అడ్డొచ్చి వారం రోజుల్లో వాన్ని తిరిగి తెచ్చుకుంటానని ప్రామిస్ కూడా చేశాక యిక తప్పింది గాదు. అయిష్టంగానే వాణ్ణి కనుమలూరు తీసుకువెళ్ళవలసి వచ్చింది.

అక్కడ వాళ్ళ దగ్గర వాడు వొకరోజు బాగానే వున్నాడు. మరుసటిరోజు అమ్మకావాలంటూ కచేరీ మొదలెట్టేశాడు. నేను ఆఫీసు నుంచి వాడి దగ్గరికి తిరిగి వెళ్ళేటప్పటికి వాడు ఇల్లంతా రణరంగం చేసిపెట్టాడు. ఆ పైన నేను దొరికాను గదా, యిక నా ప్రాణాలు కొరకడం మొదలెట్టాడు. యిక నా వల్ల గాలేదు. వారం కాదు వాడొక్క పూట గూడా సవ్యంగా వుండేలా నాకు కనబళ్ళేదు. దాంతో ఆ మరుసటి రోజు దొంగ సిక్‌లీవు పెట్టి వాన్ని మళ్ళీ మా వూరికి బయలుదేరదీయాల్సి వచ్చింది.

"వద్దులేరా! మనూరెళ్ళాక భోంచేద్దామేం?" అన్నాను వాడితో.

ఏ కళనున్నాడో వెంటనే తలూపేసి "అయితే అర్టిపళ్ళు కొనిపెట్టు" అని డిమాండ్ చేశాడు.

నేను కిటికీలోంచే నాలుగరటిపళ్ళు కొనిచ్చాను.

లేకపోయింది.

చేతి గడియారం చూసుకున్నాను. రాత్రి యెనిమిదిన్నర కావొస్తోంది. యింకెంత? పదిన్నరకల్లా యింట్లో వుండమూ!

మరో పదినిమిషాల తర్వాత బస్సు మళ్ళీ బయలుదేరింది. అప్పటిగ్గానీ వూపిరి సజావుగా పీల్చుకోలేక పోయాను. అయ్యరు కంట్లో పడనందుకు సంతోషం వేసింది.

*** *** ***

బస్సు అప్పలపూడి దాటింది. దాటాక యిరవై నాలుగు కిలోమీటర్ల పొడుగునా అడవి వుంది. ఆ అడవి గుండా బస్సుపోతోంది.

యిదేవిటి! అడవిలో యెందుకాగింది బస్సు?

"యేవైందండీ?" అడిగాను యెదుట కూర్చున్న పెద్దమనిషితో.

"బస్సు చెడిపోయింది?" చెప్పాడాయన.


హతోస్మి!

బస్సు నట్టడవిలో చెడిపోవడవా!!

నిద్రమత్తు ఎగిరిపోయింది. సీట్లో తిన్నగా కూర్చొని చూశాను. అడ్రైవరూ కండక్టరూ కలిసి యింజన్తో కుస్తీలు పడుతున్నారు.

"ఆకలేస్తోంది" రెట్టించాడు పరాంకుశం.

నేను వాడి మాటలు పట్టించుకోకుండా, 'యేవైందండి? బసెప్పుడప్పుడే కదల్దా?' కండక్టర్ని కేకేసి అడిగాను.



వాడు వొకటి తిని మిగతావి వొళ్ళో పెట్టుకున్నాడు.

అరటిపళ్ళు కొనిచ్చి నేను మళ్ళీ కిటికీలోంచి అయ్యరు కేసి చూడ్డం మొదలెట్టాను. హఠాత్తుగా భయంవేసింది. అయ్యరు అమాంతం కౌంటర్ లోంచి లేచొచ్చేసి తన కియ్యాల్సిన పాత బాకీ కోసం నిలదీస్తాడేమో! ఆ సమయంలో నా జేబులో డబ్బు లేకకాదు. ఆరొందల దాకా వుంది. అయినా అందులోంచి మూట యాభై తీసి వొకటా రెండా, మూట యాభై రూపాయలు- యివ్వాలంటే మనస్కరించవద్దూ,!

నిజానికి నాకూ ఆకలిగానే వుంది. మామూలుగా ప్రయాణాలకు ముందు, అదే పూట అయినా సరే, కడుపు నిండా దట్టించకుండా వెళ్ళను. అయితే ఈసారి మాత్రం బస్టాండు చేరుకునేసరికే ఆలస్యమైపోయింది. దాంతో కనీసం టిఫిన్ చేయడానిగ్గూడా కుదిరి చావలేదు. కాస్సేపాగి పరాంకుశం వొళ్లోంచి రెండరటిపళ్ళు తీసుకొని మింగేశాను. పళ్ళు మరీ చిన్నవి. నా కానలేదు. మూడోది కూడా లాగించేసే వాన్ని గానీ చిన్నపిల్లాడు వాడికి లేకుండా తినడానికి మనస్కరించలేదు. ఇంకా ఆ చిన్న పళ్ళు కొని, పైగా కొంచెం పచ్చిగా వున్నాయి కూడాను, డబ్బు దండగ చెయ్యడం నా కిష్టం

అయిదారు కిలోమీటర్లు వెళ్ళాక పరాంకుశం నా వొళ్ళోపడి నిద్రపోయాడు. ఆకలిగా వుండడంతో అదోరకమైన నీరసంతో నాక్కూడ కళ్ళు మూతలు పడుతున్నాయి. ఆ మిగిలిన ఒక్క అరటిపండూ యిందాకే పరాంకుశం బొజ్జలోకి చేరింది. మగతగా కళ్ళు మూసుకున్నాను. నాకు తెలియకుండానే నిద్రపట్టేసింది.

నిద్రలో వున్న నాకు మాటిమాటికీ యేదో కుదుతున్నట్టుగా అనిపించి దిగ్గున లేచి కూర్చు న్నాను. ఎప్పుడు లేచాడోగాని పరాంకుశం తన ఇష్టం వచ్చినట్టు నా మీద నఖక్షతాలు చేస్తున్నాడు.

"అబ్బా! వుండరా, యేమైంది?" అడిగాను చిరాగ్గా.

"ఆకలేస్తోంది," అన్నాడు వాడు.

బస్సులో లైట్లు వెలుగుతున్నాయి. అందరూ గందరగోళంగా మాట్లాడుకుంటున్నారు. అప్పుడు గమనించాను. బస్సు నిలబడిపోయి వుంది.

అప్పుడే ఊరొచ్చేసిందా?

కిటికీలోంచి బైటికి చూశాను - వూరుకాదు చిక్కటి అడవి.

"వుండండయ్యా! మీ తొందరోహటి! దీనితో సిగపట్లు పట్టలేక ఛస్తున్నాం," కసురుకున్నాడు డ్రైవరు యింజన్లోకి మొహం దూర్చేసి.

చచ్చాంరా భగవంతుడా! ఈ రాత్రంతా అడవి లోనే కాపురం చెయ్యాలి కాబోలు!

"ఈ రూట్లో వేరే బస్సేదేనా వస్తే యెక్కించండి!" అన్నాను కండక్టర్తో.

ఈసారి కూడా డ్రైవరే సమాధానం చెప్పాడు "యెక్కించడానికేం యెక్కిస్తాం. రాత్రి పన్నెండున్నరగ్గానీ ఈ రూట్లో మరో బస్సురాదు." అన్నాడు తను ఇంజన్లోంచి.

"ప్రైవేటు బస్సులు కూడా లేవా?" యెవరో అన్నారు.

"అవి తీసేసి చాలా రోజులైందండీ," అన్నాడు మరొకాయన అపాటి జనరల్ నాలెడ్జి కూడా లేదా అన్నట్టు.

నేను ఈసురోమని నా సీట్లో జార్లబడ్డాను.

పరాంకుశం సీటు మీద నిలబడి బస్సు రిపేరు చేస్తున్న యిద్దర్నీ వినుగుపుట్టేదాకా చూసి నా పక్కన తిరిగి బైఠాయించాడు.

యీసారి వాడు తేలుకంటే గట్టిగా తొడపాశం

పెట్టెయ్యడంతో సన్నగా అరిచి సీట్లో తిన్నగా లేచి కూర్చున్నాను.

"ఆకలేస్తోంది," అన్నాడు వాడు. ఆసరికే వాడు యేడుపు మొహం పెట్టేశాడు. నాకు గుండెలు దడదడలాడాయి. వాడు సన్నాయి వాయించడం మొదలెట్టాడంటే ఒక పట్టాన వదలడు. వాణ్ణి చూస్తే నాకు జాలి కూడా వేసింది.

"యింటికెళ్ళగానే అమ్మ అన్నం పెడుతుంది లేరా?" అన్నాను.

"ఊహు, నాకన్నం వొద్దు,"

"మరేం కావాలి?"

"నాకేం చక్కెర పొంగలి కావాలి"

నాకు నవ్వొచ్చింది. "అలాగేలే! చక్కెర పొంగలే తిందుగాని యింటికెళ్ళాక" అన్నాను

"యింటికెప్పుడెళ్తాం?"

"బస్సు బాగుచేశాక

"బస్సెప్పుడు బాగవుతుంది?"

"అయిపోతుంది నాన్నా! యింకాసేపట్లో బాగయిపోతుంది. అప్పుడేం యింటికెళ్ళి చక్కెర పొంగలీ, లడ్డూ, బూందీ అన్నీ తిందూగానీ!"

"ఊ" అని వాడు కళ్ళు మూసుకున్నాడు.

చక్కెర పొంగలి, లడ్డు, బూంది - ఆ పేర్లు చెబుతున్న నాకే నోరూరిపోతోంది, యిక ఆ పసివాడి సంగతి చెప్పాలా?

వాడు హఠాత్తుగా కళ్ళు తెరిచి "జిలేబీ కూడా" అన్నాడు.

నేను నవ్వేసి "ఓ! అలాగే, ఇప్పుడు పడుకో," అన్నాను

"అర్ధరాత్రి యిలా నట్టడవిలో వీళ్ళు మమ్మల్నేం చేస్తారో?" అన్నాడొకాయన.

"యేపులో వస్తే?" సందేహం వెలిబుచ్చిందొకావిడ.

"యీ అడవిలో పులులుండవమ్మా" అన్నాన్నేను.

"పులుల్లేవుగాని యెలుగ్గొడ్లున్నాయి" మరొకరెవరో అన్నారు.

"అమ్మో! యెలుగ్గొడ్లే!! అవి ఆడాళ్ళని చూస్తే మీద పడతాయటనే!" అడిగిందో పద్దెనిమిదేళ్ళమ్మాయి తల్లి చెవులు కొరుకుతూ.

"పులుల్లేవు, యెలుగ్గొడ్లు లేవు, ఊర్కోండెహె" కసిరాడు డ్రైవర్.

"మరి మమ్మల్నిక్కడ యెంతసేపుంచుతావయ్యా నీ పిగదరగ," అన్నరెవరో.

"భలేవాడివయ్యా! మేమేం చేతులు ముడుచుక్కూచున్నామా? మీరే చూస్తున్నారుగా" అన్నాడు చెమటలు గక్కుతున్న డ్రైవర్.

నేను నోపిగ్గా కూర్చుని వింటున్నారు.

పరాంకుశం హఠాత్తుగా లేచి కూర్చున్నాడు.


"అమ్మకావాలి" అన్నాడు.

"అమ్మా? వెళ్దాం వెళ్దాం!" అన్నాను.

"అమ్మకావాలి," యేడుపు లంకించుకున్నాడు.

నేను కంగారుగా చూసి "బస్సు కదల్నీరా" అన్నాను.

"బస్సు కదలట్లేదుఫో! నాకమ్మ కావాలి," యేడుపుఉధృతం చేశాడు. సముదాయించబోయే కొద్దీ



"ఎన్నికలో గెలిచిన మన నాయకుడు శాసనసభలో కూడా సాహసాలు చేసి తన పేరును నిలబెట్టుకోవాలని ఆశిస్తున్నా..."

శ్రుతి మరింత పెంచేశాడు. కాస్సేపట్లోనే వాడి యేడుపు భయంకరమైన రూపం ధరించింది.

"వుండు, కిందకి దిగుదాం" అన్నాను లేస్తూ కిందకి దిగితేనన్నా వాడు వూరుకుంటాడని.

"కూర్చోండి సార్! బయట పాములు తిరుగుతుంటాయి," అన్నారెవరో.

పాములే!

నాకు భయమేసింది. తిరిగి కూర్చునేశాను.

"దిగుదాం పదా" రాగం తీశాడు పరాంకుశం.

"వద్దమ్మా, పాములుంటాయి" అన్నాను.

వాడు అకస్మాత్తుగా యేపుడు మాని కాస్సేపేదో ఆలోచిస్తున్నట్టు

"వుంటే వున్నాయిలే" అని అమాంతం నా నెత్తిమీద తపీమని వొక్కటేశాడు.

"నువ్వెక్కడి పిల్లాడివిరా బాబూ! యిప్పుడెందుకు కిందకి?"

"దిగెళ్ళిపోదాం" రాగం పెంచాడు మళ్ళీ.

"యెక్కడికి?" అడిగాను బెదిరిపోయి.

"అమ్మదగ్గరికి దిగు" రాగం అరున్నొక్క శ్రుతి నందుకుంది.

"అమ్మ దగ్గరికేగా వెళ్తున్నాం, బస్సు కదల్నీ!"

"వూహు! యిప్పుడే వెళ్ళాలి"

నాకవైపు ఆకలి మండిపోతోంది. వీడి యేడుపుతో చిరాకెత్తిపోయి, "నోర్మూస్కో! వెళ్దాంలే" కసిరాను.

"అయ్యో! అదేంటి బాబూ, చిన్న పిల్లాణ్ణి కసుర్తావు! యెంత ముద్దుగా వున్నాడో పిల్లాడు. యేడవొద్దులే బాబూ, వూరొచ్చేస్తుంది" సముదాయించింది పాపమో పిల్లలగన్న తల్లి.

పరాంకుశం యేడుపు మానేసి ఆమెకేసి సీరియస్‌గా చూసి, "నువ్వొద్దు ఫో," అనరిచి రాగం అందుకున్నాడు.

"నాకాకలేస్తోంది" అని వుక్రోషం పట్టలేక నా మెడను వాడిసిపట్టి గట్టిగా గిల్లేశాడు. నేను గిలగిల్లాడిపోయాను.

"యిక చాలించరా నాయనా! వూరెళ్దాంలే గాని" అన్నాను తోచక.

ఇందాకటి తల్లిగారు నన్నగానవ్వేసి, "ఆకలేస్తోందా బాబూ! యిందా, బిస్కెట్లు తిను" అని సంచిలోంచి బిస్కెట్‌పాకెట్టొకటి తీసింది.

"అబ్బే! యెందుకులెండి" అన్నాను మొహమాటంగా.

నా మేనల్లుడు వొక్క క్షణం ఆమెనీ, ఆవిడ చేతిలోని బిస్కెట్ల పాకెట్‌నీ 'సీరియస్'గా చూశాడు. ఆమె చెయ్యి ముందుకు చాచింది. పరాంకుశం అలా చేస్తాడని నేనూహించలేదు, అమాంతం కుడి కాలెత్తి వొక్క తాపు తన్నాడు. ఆమె చేతిలోని పాకెట్టు యెగిరి వెళ్ళి ఆవిడ పక్కనే కూర్చున్న ఆవిడ పన్నెండేళ్ళ కూతురి వొళ్ళోపడింది. "అయ్యో! అయ్యో!!" అని నేను నాపోయే లోపల ఆ పిల్ల కాస్త అందులోంచి రెండు బిస్కెట్లు చెల్లించేసి కరకరా నమలడం మొదలెట్టేంది. ఆవిడగారేమో కూతురికేసీ మావాడికేసీ ఒకసారి గుర్రుగా చూసి మెదలకుండా వుండిపోయింది.

మా వాడు యథాప్రకారం యేడుపు కొనసాగించాడు.

అప్పటిదాకా యింజన్తో తంటాలు పడుతున్న డ్రైవర్ లేచి నిలబడి నుదుటపట్టిన చెమట తుడుచుకొని "ఆ బారందుకో" అన్నాడు కండక్టర్తో.

ఆ కండక్టరు మాటలవాడిలా లేడు. మౌనంగా ఓ ఐరన్ బారందుకొని డ్రైవర్ చేతికిచ్చాడు. డ్రైవర్ ఆ రోడ్డుతో యింజన్లోపల దేన్నో తపీతపీమని నాలుగైదుసార్లు మోదాడు. తర్వాత డ్రైవింగ్‌సీట్లో కూర్చొని యిగ్నిషన్ లాగాడు. బస్సొక్కసారి గుర్రుమని వూరుకుంది. అతను తిట్టుకుంటూ లేచి మళ్ళీ ఆ బార్తో యిందాకమోదిన చోట మరో నాలుగైదుసార్లు తపీమనిపించి తిరిగి డ్రైవింగ్ సీట్లో కూర్చొని యిగ్నిషన్ లాగాడు. యింజన్ యింకాస్త గట్టిగా గుర్రుమంది.

అతను మళ్ళీ లాగాడు.

"గుర్ర్...ర్...ర్" అంది యింజన్.

అతను మళ్ళీ లాగాడు.

"గుర్రుర్రుర్రు...ర్...ర్...ర్...రూ..." అని స్టార్టయి పోయి దడదడ లాడించెయ్యసాగింది బస్సు.

అమ్మయ్య, బస్సు స్టార్టయిపోయింది-

యింటికి చేరేసరికి సరిగ్గా రాత్రి పన్నెండున్నరయ్యింది.

* * *

"అదేమిట్రా, అప్పుడే వచ్చేశారు!?" నోరావులించింది మా అక్కగారు.

"యేముంది! వారం దాకా వుండనిస్తాడేమిటి నీ పుత్రరత్నం. పంపొద్దే అంటే విన్లేదు నువ్వు" అంటూ లోపలికెళ్ళాను.

పరాంకుశం వాళ్ళమ్మ చంకనెక్కాడు.

"బావ నిద్రపోతున్నాడేమిటి?" అడిగాను.

"ఆ, అందరూ నిద్దరోతున్నారు" అని కొడుకువైపు చూసి "యేం నాన్నా, మావయ్యని బాగా యేడిపించావా?" అనడిగింది మురిపెంగా.

పరాంకుశం తల అడ్డంగా ఆడించాడు. "వూహూ! మామ్మే నన్నేడిపించాడు" అన్నాడు.

మా అక్క కిసుక్కున నవ్వి, "యెందుకు?" అనడిగింది.

"మరేం,ఆకలేస్తుందంటే నాకేంకొనిపెట్లేదు."

"హారి భడవా! అరటిపళ్ళు కొనిపెట్లేదేమిటి?' అన్నాన్నేను.

"ఊ! ఆకలేస్తున్నపుడు కొనిపెట్టావా?"

"వీకెన్ని తెలివితేటల్రా" అని మరింత మురిపెంగా అని "యేరా? వీడేం తిన్లేదూ?" అడిగింది నన్ను.

"నాదేమిటి, నేనూ తిన్లేదు. వెధవ బస్సు. నట్టడవిలో ఆగిపోయింది- యిక్కడికొచ్చి తిందామను కుంటేనూ... పద్లే పద్లే! ముందన్నం వడ్డించు, కాళ్ళూ చేతులూ కడుక్కొస్తాం"

"బావుంది. ఇలా అర్ధాంతరంగా పూడిపడి అన్నం పెట్టమంటే మళ్ళీ వండాలి మరి. కూర కూడ అయిపోయింది. ఓ పన్జెయ్యి, యేమైనా మిఠాయి అంగళ్ళుంటే చూసి మిక్చర్ పట్రా. ఇలోగా తెల్లన్నం వండిపార్సేస్తాను. ఆవకాయ కూడ నిండుకుంది. యేం?" అంది తను.

నాకు హఠాత్తుగా నీరసం ముంచుకొచ్చేసింది.

"ఈ వేళకి నువ్వు వండివట్టే గాని నాకు తెలిసిన హోటలొకటి సెకండ్‌షో సినిమా వదిలేదాక వుంటుంది. అక్కడే యేదో కతికొస్తాం" అన్నాను.

"అదేం హోటల్రా ఇంతసేపుండేది?"

"హోటలంటే హోటల్ కాదు లేవే- బార్ అండ్ రెస్టారెంటు. పదరా అమ్మడూ" అని పరాంకుశాన్ని వెంటేసుకుని బయల్దేరాను.

"మాయ్యా! యెత్తుకో" అన్నాడు పరాంకుశం.

"కొద్ది దూరమేలేరా, నడువు" అన్నాను వాణ్నెత్తుకొనే ఓపిక లేక.

"నాకు కాళ్ళొణుకుతున్నాయి" అన్నాడు వాడు.

జాలేసి వాణ్నెత్తుకున్నాను. ఇప్పుడు నాకు కాళ్ళొణుకుతున్నట్టుగా వున్నాయి. ఆహారం ముట్టక నీళ్ళయినట్టుంది. ఓపిక చేసుకుని కాళ్ళీడ్చుకుంటూ వాణ్ని మోయసాగాను.

వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. గాలి చెవుల్లో గుసగుసలాడుతున్నట్టుగా వుంది. ఆకాశంలో మెల్లగా మబ్బులు ఆవరించుకొంటున్నాయి.

నడకవేగాన్ని పెంచాను. దారిలో యేమైనా హోటళ్ళు గాని, మిఠాయి అంగళ్ళు గాని తెరిచి వున్నాయేమో చూసుకుంటూ వెళ్ళాను. ఆ బార్ అండ్ రెస్టారెంట్ కూడ మూసేస్తారేమోనని భయం వేసింది. అక్కడే- అప్పుల పూడిలోనే అయ్యరుకి మాటయేభై పడేసి భోంచేసేసి వుంటే యెంత బావుండేది అని పశ్చాత్తాపం కలగసాగింది. అయ్యరు అప్పు యెంత పని చేసింది!

"మాయ్యా! హోటల్లో చక్కెరపొంగలి దొరుకుతుందా!" క్వరీ వేశాడు పరాంకుశం.

"ఆ, దొరుకుతుంది" అన్నాను రొప్పుతూ.

"జిలేబీ?"

"జిలేబీ కూడా దొరుకుతుంది"

పదిహేను నిమిషాలు పట్టింది నాకు అక్కడికి వెళ్ళేటప్పటికి.

వెళ్ళేసరికి- ఇంకేవుంది- ఆ బారండ్ రెస్టారెంటు కూడ మూసే వుంది. 'శనివారము సెలవు' అని బయట వేళ్ళాడుతున్న బోర్డు నన్ను వెక్కిరించింది.

"ఇదేనా హోటలు?" అడిగాడు పరాంకుశం.

నేను మాట్లాడలేదు.

"మూసుందేం?" మళ్ళీ అడిగాడు.

'నా శ్రాద్ధానికి' అని మనసులో అనుకుని, 'అవును మూసేశారు గాని ఇంటికి పోదాం పద" అన్నాను.

ఆ మాట వాడిమీద విచిత్రమైన ప్రభావం చూపించింది.

యెలా తప్పించుకున్నాడో నా పట్టులోంచి పాదరసంలా జర్రున నేలమీదకు జారిపోయాడు. నేను వాణ్ణి పట్టుకునే లోపలే పరుగెత్తుకుంటూ వెళ్ళి ఎత్తుగా వున్న బార్ గేటునెక్కేశాడు.



వధూవరులిద్దరు డాక్టర్లట. అందుకే పూల దండలకు బదులు స్టెత్ స్కోపులు మార్చుకుంటున్నారు.

"వారే, వారే! పరాంకుశం! యెక్కడికి? యెక్కడికి?" నేను వెంట పరిగెత్తాను. వాడు గేటు పైకంటా యెగబాకి యెక్కి కూర్చున్నాడు.

నేను వాడి దగ్గరికెళ్ళి రెక్కపుచ్చుకు లాగాను.

మెరుపులా వచ్చి వాడి కాలు నా గడ్డం కింద తగిలింది.

దవడలదిరిపోయాయి!

"నాకు చక్కెర పొంగలి కావాలి" వాడు మరో సారి కాలు విసిరాడు నావైపుకు. ఆ తాపు తప్పించుకుని "అమ్మ చేసిపెడుతుంది రారా" అన్నాను.

"నాకు జిలేబీ కావాలి" ఈసారి వాడి కాలొచ్చి ముక్కుమీద తగిలింది. కళ్ళు బైర్లు కమ్మాయి. వొళ్ళు మండిపోయింది.

"దిగరా!" కసిరాను కోపంగా.

"దిగను" వాడుమొండికేశాడు.

నేను వాడి రెక్కపుచ్చుకొని లాగే లోపలే నా భుజం మీద యెవరిదో చెయ్యి పడింది.

పులిక్కిపడి వెనక్కి తిరిగాను.

"యేమిటది? యెవర్నువ్వు? ఇక్కడేం చేస్తున్నావు?" లాఠీ విలాసంగా యెడం చేత్తో తిప్పుతూ అడిగాడు సబ్ ఇన్‌స్పెక్టర్.

నా గొంతు తడారిపోయింది.

"యే...యే...యేమీలేదు" అన్నాను నంగిగా.

"ఆ కుర్రాణ్ణి అవతలికి దింపుతున్నావా?" సాధికారంగా అడిగాడు సబిన్స్పెక్టర్. అతని చెయ్యి నా భుజం మీదినుంచి పాకి కాలర్‌పైకి వచ్చింది.

నేను గొంతు పెగుల్చుకోవలసి వచ్చింది.

"అవతలికి కాదండీ...ఇవతలికే..." అన్నాను గుటకలేస్తూ.

"వాణ్ణెందుకు గేటెక్కించావ్?"

నేను మళ్ళీ గొంతు పెగుల్చుకున్నాను.

"మేము సెకండ్‌షో నుంచి వస్తున్నామండీ" అకారణంగా అబద్ధమాడాను. "మావాడిక్కడ హోటలుందని జిలేబీ కావాలంటూ గేటెక్కాడు. దించుతున్నాను."

ఇన్స్పెక్టర్ అనుమానంగా చూశాడు.

"సినిమాకా? యే సినిమాకి?" తీక్షణంగా అడిగాడు.

"పాతాళభైరవి" అన్నాను గబుక్కున. అక్కడికి దగ్గర్లో వున్న థియేటర్లో పాతాళభైరవే ఆడుతోంది, మూడు రోజుల క్రితం నేనిక్కడుండగా.

ఇన్స్పెక్టర్ మొహంలో అనుమానం తొలిగిపోయింది. చిన్నగా నవ్వాడు వెక్కిరిస్తున్నట్టు "పాతాళ భైరవి కెళ్ళావా! సరే పద" అన్నాడు.

"యెక్కడికి;?" అడిగాను బెదిరిపోయి.

"స్టేషన్‌కి"

"దేనికి?"

"పాతాళభైరవి నిన్ననే తీసేశారు"

నా గుండె జారిపోయింది.

ధైర్యం కూడబలుక్కుని అన్నాను-

"స్...స్...సారీ! అయామ్ సారీ! హఠాత్తుగా మిమ్మల్ని చూసి మాట తడబడి పొరపాటుగా మాట్లాడేశాను. నేను అడ్వకేట్ రంగనాథం గారబ్బాయిని. నా పేరువేణు. కనుమలూర్లో వర్క్ చేస్తున్నాను. ఇందాకే వూర్నించి వచ్చాం. బస్సు దార్లో చెడిపోయి ఆలస్యమైంది. ఇక్కడ ఈ రెస్టారెంట్లో భోంచేద్దామనొచ్చాం. ఇది కాస్త మూసుండడం చూసి మావాడు మారాం చేస్తూ గేటెక్కాడు. అంతే" అన్నాను గబగబా మాట్లాడుతూ.

ఇన్స్పెక్టర్ కళ్ళలోకి అనుమానం తిరిగొచ్చింది.

అతను నన్ను నమ్మడం లేదని నాకు తెలుసు. నిమిషానికి పది రకాలుగా మాట్లాడితే యెవర్నీ నమ్మరు.

"నువ్వు రంగనాథం గారబ్బాయివా?" అన్నాడు నమ్మలేనట్టు.

నేను నీరసంగా నవ్వి తలూపాను.

"నిన్నెప్పుడూ చూడలేదే!"

"మీరు చూడలేదేమో కాని నేను మిమ్మల్ని మా నాన్నగారితో మాట్లాడుతుండగా చూశాను."

అతను నా కాలర్‌మీద నుంచి చెయ్యి తీసేశాడు.

"సరే, పద. ఆ అబ్బాయి నెత్తుకో"

"యెక్కడికి?"

"రంగనాథంగారింటికి".

నాకు ప్రాణాలు లేచొచ్చాయి.

"రారా" అన్నాను పరాంకుశం రెక్కపుచ్చుకొని.

"వూహూ! నాకు జిలేబీ కావాలి"

నాకు సహనం పోయింది.

"వస్తావా? రావా?" గొంతు పూడ్చుకు పోతుండగా గట్టిగా అరిచాను.

సమాధానంగా వాడి యెడమకాలొచ్చినా ముఖాన్ని తాకింది.

నేనొక్కడుగు వెనక్కివేశాను.

సబిన్స్పెక్టర్ యేమనుకున్నాడో యేమో నన్ను పక్కకు జరిపి పరాంకుశం రెక్కపుచ్చుకు లాగి యెత్తుకోబోయాడు.

వెంటనే నాకు అయిన శాస్తే అతనికీ జరిగింది. ఆయన టోపీ యెగిరిపోయింది. ఇన్స్పెక్టర్ వెనక్కి తూలాడు.

నాకిహ కోపం పట్టశక్యం కాలేదు. లాగిపెట్టి వాడి చెంపమీద నొక్కటి తగిలించాను.

పరాంకుశం కెవ్వుమన్నాడు.

భీకరంగా యేడుస్తూ నా మీదికి దూకాడు. నేను వాణ్ణి పడకుండా పట్టుకోవాల్సి వచ్చింది.

వాడు నా ముఖం రక్కి బుగ్గలు పట్టుకుని గిల్లేశాడు.

నేను బాధగా తలవిదిలించాను.

ఆఖర్న నా మెడమీద పళ్ళతో గట్టిగా కొరికేశాడు.

కెవ్వున కేకేశాను.

ఇన్స్పెక్టర్ ఖంగారుగా ముందుకొచ్చి వాణ్ణి నా




నుంచి లాక్కోబోయాడు. వాడు ఆయన చేతిని కూడ పట్టి కొరికేశాడు.

యీసారి అరవడం యిన్స్పెక్టర్ వంతయ్యింది.

"మీరు వాళ్లేం చెయ్యొద్దు. నేను సముదాయిస్తాను లెండి" అన్నాను నేను రొప్పుతూ.

"మా బాబు కదూ! మా అమ్మ కదూ! అమ్మ దగ్గరికి పోదాం పద. యింట్లో అమ్మేం, జిలేబీ చేసి పెడుతుంది. సరేనా! పోదాం పద" అని బుజ్జగించడం ప్రారంభించాను.

నా బుజ్జగింపుతో వాడు కొంత శాంతించాడు. వాడి వుక్రోషం అంతా యేడుపు కింద మారిపోయింది. యింటికి వెళ్ళేదాక వాడలా యేడుస్తూనే వున్నాడు.

యింటి తలుపు యిన్స్పెక్టరే తట్టువలసి వచ్చింది.

* * *

ఆ తర్వాత రెండురోజులకు కనుమలూరు వెళ్తున్న మా వూరి బస్సు మధ్యాహ్నం భోజనానికి అప్పలపూడిలో కృష్ణవిలాస్ ముందాగింది.

నేను బస్సు దిగి తిన్నగా హోటల్లోకెళ్ళాను.

కౌంటర్లో వున్న అయ్యరు నన్ను వెంటనే గుర్తు పట్టలేదు. గుర్తుపట్టాక-

"యెన్నా సార్! యెన్ని దినములకు దా దర్శనం యిస్తావుందారు! యెన్నా సమాచారమ్? బాగా వుండారా?" అనడిగాడు.

"ఆ! చాలా కులాసాగా వున్నాను. మీ పాతబాకీ నా దగ్గర వుండిపోయింది. యిచ్చిపోదామని వచ్చాను" అన్నాను పర్సు తెరుస్తూ.

అయ్యరు చిట్టా పుస్తకం తిరగేసి, "యెన్నా సార్! చాన్నాళ్ళుదా చేసి వుండారే!" అన్నాడు. ఆ మాటలో ఆరోపణ లేదు. యేదో కారణం లేకుండానే ఆలస్యం అయి వుండదులే అనే భావం కనబడింది.

నేను మనస్సులోనే సిగ్గుపడాల్సి వచ్చింది. అయ్యరు బహుశా పరుషంగా నాతో మాట్లాడతాడనుకున్నాను. ఆలస్యానికి నిందిస్తాడనుకున్నాను. కానీ అలా జరగలేదు.

"కొన్ని కారణాల వల్ల ఆలస్యమైంది. అంతే!" అన్నాను.

ఆ మాట అంటుండగా నా మొఖం ఎర్రబడింది.

"గుర్తుపెట్టుకొనిదా యిస్తా వుండారు. అది చాలు" అన్నాడు అయ్యరు.

"యెన్నాళ్ళైనా అప్పు అప్పే గదా అయ్యరూ! రుణం యెప్పుడో నాహప్పుడు తీర్చవలసిందేగా" అన్నాను వేదాంత ధోరణిలో.

అని-

"అప్పుచేసి యెగవెయ్యడం నాకేమాత్రం చేత గాదు" అని కూడా జోడించాను. ●

## రెండవసారి

"డాక్టరుగారూ! మీ పేషెంట్ రెండుసార్లు టైఫాయిడ్ వచ్చి పోయాడటకదా?"

"అవునయ్యా, మొదటిసారి టైఫాయిడ్ పోయింది, రెండవసారి నేను ఇచ్చిన మందులకు టైఫాయిడ్ వుండి, సుబ్బారావు పోయాడు!"

"

## కళ్లకు, కాళ్లకు సంబంధం?!

మన కంటి దృష్టి కడవరకూ బాగుండాలంటే కాళ్లయందు కూడా శ్రద్ధ వహించాలని ఆయుర్వేదాచార్యులు శ్రీ వాగ్భటాచార్యులు తెలియజేశారు.

మన పాదాలకు చేసే ఉపచారాల వల్ల పాదాలకు మేలు కలగడమే గాక కండ్లకు గూడా మేలు చేకూరు తుందను వైనాన్ని శ్రీ వాగ్భటాచార్యులు తమ శిష్టాంగ హృదయంలో ఇలా తెలిపారు—

ద్వే పాదమధ్యే పృథుసన్నివేశే
సిరే గ తే తే బహుధా చ నేత్రే
తా మ్రక్షణోద్వర్తన లేపనాదీన్
పాద ప్రయుక్తాన్ నయనం నయంతి!
మలోష్ణ సంఘట్టన పీడనాద్యైః
తా దూషయంతే నయనాని దుష్టాః!
భజేత్పదా దృష్టి హితాని తస్మాత్
ఉపాన దభ్యం జన ధావనాని!

రెండు పాదాల నుండి స్థూలమైన రెండు సిరలు బయలుదేరి బహువిధాలుగా కండ్లను చేరుచున్నవి. ఆ సిరలు - పాదాలకు కరుగుట, పాదాలను పట్టించుకొనుట, పాదాలకు చల్లని లేపనాదులను పూయుట, మొదలగువాని వలన కలుగు ఫలితాలు కండ్లకు కూడా అందించుచున్నది. పాదాల కేర్పడు మాలిన్యం, వేడిమి, తాకుడు, నలుగుడు- వీటి వలన ఆ సిరలు దూషించబడి కంటికి చెరుపుచేయుచున్నవి. అందువలన పాదాలకు చెప్పులను ధరించుట, నువ్వుల నూనె పాదాలకు పూయుట, పాదాలను మాటి మాటికి కడుగుట - నీవిని చేయాలి. దీనివల్ల కాళ్లూ, కళ్లూ రెండు బాగుంటాయన్న మాట.

—ఆయుర్వేద శిరోమణి
రాజరాజేశ్వర శర్మ

"